నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 22 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 12



## తెలంగాణ సైబర్ కమాండో శిక్షణకు ఎంపికైన ప్రశాంత్ కుమార్

ఉద్యోగులు తమ విధుల్లో నైపుణ్యం చూపిస్తే ప్రోత్సాహకాలు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



8 లో

# బొడ్డెమ్మ... బొడ్డెమ్మా కోల్...!

### గ్రామాల్లో నేటి నుండి ప్రారంభం కానున్న బొడ్డెమ్మ పండుగ వేడుకలు...

### తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న సంబరాలు





చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమని చెప్పవచ్చు. యాస, భాషలోనే కాదు.. ఇక్కడి పండుగలు కూడా విభిన్నంగా ఉంటాయి. సద్దుల బతుకమ్మకు ముందు తొమ్మిది రోజులపాటు పెళ్లికాని యువతులు, చిన్నారులు ఆనందంగా జరుపుకునే ఉత్సవాలలో బొడ్డెమ్మ పండుగ ఒకటి. ఈ నేపథ్యంలో నేడు మిగతా 2లో..

## వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2024-25 వానాకాలం ధాన్య కొనుగోలు లక్ష్యం 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులు

జిల్లా వ్యాప్తంగా 203 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



8 లో

## సభ్యత్వ నమోదులో బిజెపి ముందుండాలి

### కేంద్రమంత్రి జార్జ్ కొరియన్




8 లో



2 లో

## భూ సేకరణ పనులను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# బొడ్డెమ్మ... బొడ్డెమ్మా కోల్...!

మొదటి పేజీ తరువాయి..

ఆదివారం నుండి గ్రామాలలో అత్యంత వైభోపేతంగా ప్రారంభమయ్యే బొడ్డెమ్మ పండుగ విశిష్టత పై ప్రత్యేక కథనం... బతుకమ్మ బిడ్డనే బొడ్డెమ్మ అన్నది జానపద పరిశోధకుల అభిప్రాయం. బొడ్డెమ్మకు బొట్టె, బొడిప, బొటిమ, పొట్టి అనే పర్యాయపదాలు ఉన్నాయి. ఈ పదాలన్నింటికీ చిన్నది అనే సామాన్యర్థం కనిపిస్తుంది. బొడ్డెమ్మ అంటే ధాన్యపు కుప్ప అనే అర్థం కూడా ఉంది. ఉదంబర చెట్టును సంతానం లేని వారు వివాహం జరగడంలో ఆలస్యమైన వారు పూజించే అనుస్థాన సాంప్రదాయం బహుళ ప్రచారంలో ఉంది. ఉదంబార చెట్టునే అత్తి చుట్టూ లేదా మేడి చెట్టు అంటారు. ఇలా ఈ చెట్టు పూజనే బొడ్డె పూజ అయిందని పెద్దలు చెబుతున్నారు. ఈ పండుగ ఆడపిల్లలకు ప్రత్యేకం. వాళ్లు ఇంటి ఎదుట ఆడుతూ పాడుతూ ఉంటే పెద్దలు ముచ్చటపడి పోతుంటారు. వినాయక నిమజ్జనం ముగిసిన ఏడు రోజుల తర్వాత భాద్రపద పంచమి నుంచి బొడ్డెమ్మ పండుగను జరుపుకుంటారు.

బొడ్డెమ్మను తయారు చేయడం ఇలా...

చెరువు నుంచి తెచ్చిన రేగడి మట్టితో లేకుంటే పుట్టమన్నుతో పీటపై బొడ్డెమ్మను తయారు చేస్తారు. కొందరు వలయాకారంలో ఐదు దొంతరులుగా మరికొందరు చతురస్రాకారంలోనూ తయారుచేస్తారు. తర్వాత ఎర్రమట్టితో బొడ్డెమ్మను అలికి ముగ్గులు పెట్టి ప్రత్యేకంగా అలంకరిస్తారు. చివరి భాగంలో కలశం పెట్టి అందులో బియ్యం పోస్తారు. కలశం పైన రవిక బట్ట చుట్టి తమలపాకులో పసుపుతో గౌరమ్మను తయారుచేసి పెడతారు. ఈ బొడ్డెమ్మను రుద్రాక్ష, బీర, మల్లె, జాజి పూలతో ప్రత్యేకంగా అలంకరించి దేవుడి గదిలో ఉంచి పూజిస్తారు. సాయంత్రం వాకిట్లో అలుకు చల్లి చుక్కల ముగ్గు వేసి బొడ్డెమ్మను పెట్టి తొమ్మిది రోజులపాటు పాటలు పాడుతారు.

### బాయి బొడ్డెమ్మ...

తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలోని కొన్నిచోట్ల బాయి బొడ్డెమ్మగా కూడా పిలుస్తారు. దీనికోసం చిన్న గుంత తవ్వి చుట్టూ నాలుగు దిక్కుల నాలుగు గద్దెలు వేసి వాటిని అలికి ముగ్గులు పెట్టి పూలతో అలంకరించి బావి మధ్య ఒక వెంపలి చెట్టు మొక్కను నాటుతారు.



తర్వాత దాని చుట్టూ ఉన్న గద్దెలపై పూలు పోస్తూ పాటలు పాడుతారు. చివరి రోజున ఆ పూలను నీటిలో నిమజ్జనం చేస్తారు.

### పందిరి బొడ్డెమ్మ...

కొన్నిచోట్ల పందిరి బొడ్డెమ్మ అంటూ విభిన్నంగా జరుపుకుంటారు. ఇంటిముందు సీతాఫలం కొమ్మలు, ఆకులతో చిన్న పందిరి వేసి ఆ పందిరి లోపలి వైపు కప్పునకు సీతాఫల కాయను, మొక్కజొన్న కంకిని వేలాడదీస్తారు. తర్వాత వాటి కింద అలికి ముగ్గులు వేసి పుట్టమన్నుతో తయారుచేసిన బొడ్డెమ్మను ప్రతిష్టిస్తారు. పూలతో అలంకరించి పసుపు గౌరమ్మను చేసి బొడ్డెమ్మ పక్కన పెడతారు. అనంతరం బొడ్డెమ్మ.. బొడ్డెమ్మా... వలలో... బిడ్డ లెందారే వలలో... నీ బిడ్డ నీల గౌరు వలలో... నిత్య మల్లె చెట్టు వలలో అంటూ తొమ్మిది రోజులపాటు యువతులు, చిన్నారులు ఆనందంగా ఉత్సవాలు జరుపుకుంటారు.

### గుంట బొడ్డెమ్మ...

మనిషి అడుగు పడని చోట ఒక గుంటను తవ్వుతారు. దాని చుట్టూ మళ్ళీ 5 చిన్న గుంటలు చేస్తారు. ఈ గుంటలన్ని పూలతో అలంకరిస్తారు. మధ్యన



ఉన్న ప్రధాన గుంటలోని పూలను అలాగే ఉంచుతారు. నాలుగు దిక్కుల ఉన్న గుంటల్లోని పూలను మాత్రం తీసివేస్తూ కొత్త పూలు వేస్తూ పాటలు పాడుతారు. చివరి రోజున గుంటలోని పూలన్నీ తీసి ఒక పాత్రలో వేసి నీటిలో నిమజ్జనం చేస్తారు.

### బావిలో నిమజ్జనం...

ప్రతిరోజు ఆటలు ఆడుకున్న తర్వాత చివరి రోజున బావిలో నిమజ్జనం చేస్తారు. దీన్ని అంపటం అంటారు. చివరి రోజు కలశంలో పోసిన బియ్యాన్ని పరమాన్నంగా బెల్లం కలిపి ప్రసాదంగా స్వీకరిస్తారు. పెండ్లిడు అమ్మాయిలు ఈ రవిక బట్టతో జాకెట్ కుట్టించుకుంటారు.

బొడ్డెమ్మను బావిలో నిమజ్జనం చేసే సమయంలో పాట...
బొడ్డెమ్మ...బొడ్డెమ్మా... బిడ్డలెందారే...
బావిలో పడ్డ వారికి భారిద్దరమ్మా...
చెర్లపడ్డ వారికి చేరిద్దరమ్మా..
కుంట్ల బడ్డ వారికి కోరిద్దరమ్మా... అంటూ పాడుతారు.

### బొడ్డెమ్మ ప్రసాదం...

ఆటలు ఆడిన తర్వాత పప్పు, బెల్లం నైవేద్యంగా పెట్టి బొడ్డెమ్మను నిద్రపుచ్చుతారు. బొడ్డెమ్మను నిద్రపుచ్చే క్రమంలో పాడే పాటలు తెలంగాణ సంస్కృతిలోని కమ్మదనానికి ప్రతిఘటన నిలుస్తాయి. బొడ్డెమ్మ పండుగ జరుపుకునే కాలంలోనే అనుములు, పెసర్లు, మొక్కజొన్నలు పండుతాయి. ఈ ధాన్యాల పేర్లన్నీ బొడ్డెమ్మ పాటలు కనిపిస్తాయి. శివుడి భార్యలైన గంగ, గౌరీల కలహాలు కూడా పాటలకు ప్రధాన వస్తువుగా ఉంటాయి



# భూ సేకరణ పనులను వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కన్వేయర్ కెటిపిపి పరిశ్రమకు బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, కేటిపీపీ భూముల సరిహద్దులు ఏర్పాటు, తాడిచర్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుండి ఘనపురం మండలంలోని చెల్పూరులోని కేటిపీపీకి కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 17 కిలోమీటర్లకు 133 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉండగా సుమారు 14 కిలోమీటర్లు భూసేకరణ జరిగిందని తెలిపారు. భూ నిర్వాసితులకు పరిహారం అందించామని మిగిలిన 3.5 కిలోమీటర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సి పల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరపాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో మంగిలాల్, కేటిపిపి సిఈ సిద్దయ్య, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు

## ఆస్పత్రికి తరలింపు



గణపురం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన సంపంగి సమ్మయ్య అల్లెపు దేవాన్స్ ల పై శనివారం కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఈ సంఘటన జరిగింది ఇంటి సమీపంలో ఉన్న ఇద్దరిపై కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికీ భారీగా రక్తస్రావం కావడంతో వెంటనే వారిని 108 వాహనంలో





ముందుగా ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎంజీఎం కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పరకాల సింగల్ విండో సొసైటీ సీఈవో కోడెల రమేష్ సస్పెండ్

## సస్పెండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసిన సొసైటీ పాలకవర్గం

పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల సింగల్ విండో సొసైటీ సీఈఓ గా పనిచేస్తున్న కోడల రమేష్ ను సస్పెండ్ చేస్తూ పరకాల సింగల్ విండో సొసైటీ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఆడిట్ లెక్కలలో మరియు ఇతర తప్పిదాల వలన అక్రమాలకు పాల్పడడం వలన జిల్లా అధికారుల ఆదేశానుసారం సీఈవో రమేష్ ను సస్పెండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం




చేయడం జరిగిందని తెలియజేశారు. పరకాల సొసైటీ ఇన్చార్జి సీఈఓ గా నాగరాజును నియమిస్తూ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల సింగల్ విండో సొసైటీ పాలకవర్గం మరియు నోడల్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి.ఆడిటర్ రవీంద్ర.మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

ఆత్మకూర్ సెప్టెంబర్ 21, (సూర్య న్యూస్): కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆత్మకూర్ మండల పద్మశాలి సంఘం భవనంలో అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ తొలితరం ఉద్యమకారులు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు,మూడు తరాల ఉద్యమ నాయకుడు తెలంగాణే శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఎళ్ళ వయసులో జౌతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అని అలాంటి వారి ఆశయాల అనుగుణంగా ప్రజలందరం చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇరసడ్ల సదానందం,మండల ఉపాధ్యక్షులు బలబద్ర కిషోర్,పాపని రవీందర్, మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, ఆత్మకూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు వడ్డేపల్లి వేణు, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్త కేదారి, పద్మశాలి యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, వెల్దే లక్ష్మణమూర్తి, కొంపల్లి రవి, చిమ్మని బిక్షపతి,చిమ్మని బిక్షపతి,వెల్దే సదానందం,జాగిలపు శ్రవణ్ కుమార్,వెల్దే సుదర్శన్,మాచర్ల రవితేజ,మాచర్ల సదానందం, వంగరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబం కు 20,000/- ఆర్థిక సహాయం



ఏటూరు నాగారం. సెప్టెంబర్ 21. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం గ్రామం కు చెందిన చిన్నారి కంకణాల గీతిక గత కొన్ని రోజులుగా విష జ్వరంతో బాధపడుతూ ఎంజియం హాస్పిటల్ మరణించినది. ఈ విషయాన్ని బ్లడ్ డోనర్స్ ఉపాధ్యక్షులు మెరుగు హరీష్, బ్లడ్ డోనర్స్ కార్యదర్శి మల్యాల పవన్ , మహమ్మద్ మున్నా ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ దాతల సహాయం తో 20,000/- రూపాయలు సమాకూర్చి అట్టి రూపాయలను వారి ఇంటి వద్దకు వెళ్లి, వారిని పరామర్శించి వారికి అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మల్యాల పవన్, మహమ్మద్ మున్నా, అజాహర్, రాజేందర్, తాటి వంశీ, బండారి హరికృష్ణ, పలక యశ్వంత్, దుగిని నవీన్, రానుబోయిన రాజు, ఆవుల లక్ష్మీనారాయణ, రెడ్డిరాము, కుదుదుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న కలప పట్టివేత



ఇనుగుర్తి, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మీదుగా డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను శుక్రవారం రాత్రి అటవీ అధికారులు పట్టుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రేణుక ఒక ప్రకటనలో తెలిపారు.అటవీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఇనుగుర్తి మీదుగా డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది వాహనాన్ని పట్టుకొని డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం డీసీఎంను సీజ్ చేసి ఫారెస్ట్ కార్యాలయానికి తరలించామని,వాహనంలో తరలిస్తున్న కలప సుమారు 8 టన్నుల బరువు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సక్రం,సెక్షన్ ఆఫీసర్ రామారావు,బీట్ ఆఫీసర్లు యాకుబ్,జనార్ధన్ లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో పాడి గేదెలు మృతి



ఆత్మకూర్ సెప్టెంబర్ 21,(సూర్య న్యూస్): పిడుగుపాటుతో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో చోటు చేసుకుంది. గేదెల యజమాని తెలిపి వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి నీరుకుళ్ళ గ్రామంలో దళిత నిరుపేద పశువుల కాపరి తుప్పరి కట్ట స్వామి పాడి గేదెలను అడవిలోకి తీసుకెళ్లి సాయంత్రం ఇంటికి తీసుకు వచ్చిన తర్వాత తన ఇంటి ముందు ఉన్న పశువుల కొట్టంలో పాడి గేదెల ను కట్టేసి వర్షం పడటంతో తన ఇంట్లోకి వెళ్ళాడు కాసేపటికి భారీ వర్షంతో పాటు మెరుపులు ఉరుములతో పిడుగులు పడుతూ తన పశువుల కొట్టం మీద పిడుగు పడటంతో అందులోని ఉన్న రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి భారీ శబ్దం పడటంతో బయటికి వచ్చి చూసేసరికి పాడి గేదెలు మృతి ఉన్నాయి. కాగా విషయం తెలుసుకున్న గ్రామ పశువైద్యాధికారి ఆత్మకూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంఘటన చేరుకొని పంచనామా రిపోర్ట్ చేశారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి యజమానికి నష్టపరిహారం అందేలా చేస్తామన్నారని తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుండె కర్నాకర్ తండ్రి గుండె బుచ్చయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందారు.కాగా శనివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బుచ్చయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు చింతం సదానందం , సుంకరి శివ, దొంగల రమేష్,గోలి రాజయ్య,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసిన కాంగ్రెస్ నాయకులు



జఫర్ గడ్, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్(సూర్య): నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం హైదారాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి అధ్యక్షుడిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, జిల్లా పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, జఫర్గడ్ మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, జిల్లా నాయకులు మండల యాదగిరి,కుల్లా మోహన్ రావు, అన్నెపు అశోక్, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్, రాజిరెడ్డి, శిరీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సుశ్రుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ రవీందర్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సుశ్రుత హాస్పిటల్ నందు సుశ్రుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ రవీందర్ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు 18 సంవత్సరాలు నిండిన 60 సంవత్సరాల లోపు యువకులు ఎవరైనా 120 రోజులకు ఒకసారి రక్తదానం చేయడం చాలా మంచిదని పేర్కొన్నారు మనము ఆపద కాలంలో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు ఇవ్వలేక పోతాము కానీ ఇలా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినప్పుడు రక్తదానం చేయడం వల్ల ఈ రక్తాన్ని ప్రమాదాల బారిన పడ్డవారికి అందజేసి వారి ప్రాణాలు నిలవడానికి దోహదం చేసిన వారవుతామని అందుకోసమే రక్తదానం చేయడం చాలా మంచిదని అన్నారు మానవ శరీరంలో రక్తకణాలు 120 రోజులకు ఒకసారి మరణించి మరల ఉత్పత్తి అవుతాయని అందుకోసమే రక్తదానం చేయడం వల్ల శరీరంలో రక్తం త్వరత్వరగా శుద్ధి అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి వైద్యులు నరేంద్ర మోడీ అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.





## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దుగ్గొండి సెప్టెంబర్21( మేజర్ న్యూస్): ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళిదాస్ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా పాఠశాల, ఇంటి ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి 9 గంటల వరకు, ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు అనంతరం విద్యార్థుల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నెంబాబు, నరేందర్, రమేష్, పి ఈ టి రాంబాబు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అబ్బోజు కుటుంబానికి అండగా ఆరెళ్ల రమేష్ గౌడ్

### మానవత్వంతో బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 21 మెజర్ న్యూస్ (సూర్య ): అబ్బోజు కుటుంబానికి ఆసరాగా, మానవత్వంతో బాధిత కుటుంబానికి బియ్యం అందించి మనసున్న వ్యక్తిగా నిలిచాడు వేములపల్లి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్. మండలంలోని వేములపల్లి గ్రామంలో ఇటీవల సంగీత వాయిద్య కళాకారుడు అబ్బోజు మొగిలి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో దశదినకర్మ చేయలేని పరిస్థితి ఉందని తెలుసుకొని మంచి మానవత్వంతో 50 కిలోల బియ్యాన్ని తన పార్టీ అనుచరులతో అందించాడు. స్థానికంగా ఆయన లేకపోయినా పార్టీ నాయకులకు సూచించి బియ్యం అందించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం చేసిన ఆరెల్లి రమేష్ గౌడ్ కు మొగిలి కుమారులు చంద్రసేన, చారి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న వారే గొప్ప నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బత్తిని బాబు గౌడ్, యూత్ అధ్యక్షుడు గునిగంటి చిరంజీవి,పండుగ రవి తదితరులు పాల్గొన్నారు. ఖర్చుల నిమిత్తం మొగిలి కుమారుల స్నేహితులు 6000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు ధ్యేయం




### పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు సంకాబద్రి నారాయణ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్(సూర్య): ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియుటిఎస్ పనిచేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంక బద్రి నారాయణ అన్నారు. మహబూబాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత 52 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల అనేక సమస్యలను పిఆర్టియు పరిష్కరించినదని,కౌన్సిలింగ్ విధానాన్ని తీసుకొచ్చి ఉపాధ్యాయులకు అనుకూలమైనటువంటి ప్రదేశాలకు వెళ్లేలా, అప్రెంటిస్ వ్యవస్థ రద్దు, చైల్ కేర్ లీవులు, ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టులు, ప్రాథమిక పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయ పోస్టులు, ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్,ఫిజికల్ సైన్స్, మరియు పండిట్ల అప్గ్రేడేషన్ ,వంటి ఎన్నో జటిలమైన సమస్యలను పిఆర్టియు ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించిందని రాబోయే కాలంలో మంచి 50% ఫిట్మెంట్తో పిఆర్సి వచ్చే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వ హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ వ్యవస్థను రద్దు చేసి ఓ పి ఎస్ ను ప్రవేశపెట్టేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు రావడానికి కృషి చేస్తామని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈఓ,డైట్ లెక్చరర్ వంటి పదోన్నతులు వచ్చేలా ప్రయత్నం చేస్తామని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు,కేజీబీవీ ఉపాధ్యాయులకు,ఎంఆర్సి సిబ్బందికి,మినిమం టైం స్కేల్ ఇప్పిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా వివిధ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్నటువంటి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు మరియు మోడల్ స్కూల్ సిబ్బందికి హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల శాఖకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షులుగా భూక్యా రామోజీ నాయక్ ,ప్రధాన కార్యదర్శిగా కాపరబోయిన సుజాత,అసోసియేట్ అధ్యక్షులుగా కే నాగరాజు, ఉపాధ్యక్షులుగా బి విజయ్ ,బి కౌసల్య.కార్యదర్శులుగా వి.మధు ఓ.సుశీల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మండల శాఖ మాజీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి.పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ శాంతి దినోత్సవం వేడుకలు




మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ శాంతి దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాంక్షించే సంస్థ అయినా ఐక్యరాజ్యసమితికి మనం సహయ సహకారాలు అందించాలని ఆ క్రమంలో భాగంగా మనం నివాసం ఉంటున్న ప్రాంతం నుండి మనం చదువుకునే విద్యాలయాల వరకు కూడా శాంతి పూర్వకమైన వాతావరణాన్ని మనం తయారు చేయాలని గౌతమ బుద్ధుడు, గాంధీజీ పుట్టిన ఈ నెల పై హింస జరగడానికి తావు లేదని వ్యాఖ్యానించారు. ప్రతి వ్యక్తి ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ఉండాలని, ఇతరులకు కీడు చేయకుండా సోదర భావంతో శాంతిని కాంక్షించే విధంగా ప్రవర్తన ఉండాలని అప్పుడే అది ప్రపంచశాంతికి కారణమవుతుందని వివరించి అలాగే కళాశాల విద్యార్థినులు ఆయోష మరియు నిహారిక ప్రపంచశాంతి దినోత్సవ నేపథ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థి చందన విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, అధ్యాపకులు బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ బి యం.వినోద్ కుమార్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరన్న, కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్,ఆర్ పూజిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అల్లం బాలిరెడ్డికి ఈ గ్రామ స్వరాజ్ అవార్డు

### దేశంలో మరియపురంకు అరుదైన గుర్తింపు

గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ స్థాయిలో మరియపురం గ్రామానికి మరో గుర్తింపు లభించింది. అగ్రశ్రీ సంస్థ ఆద్వర్యంలో దేశంలో ప్రకటించిన ఆరు అవార్డులకు గాను ఆరు రాష్ట్రాలు ఎంపిక య్యాయి.అందులో తెలంగాణ రాష్ట్రం నుండి వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియ పురం గ్రామం ఒకటిగా నిలిచింది. మరియపురం గ్రామం మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి 'ఈ గ్రామ స్వరాజ్ ' అవార్డుకు ఉత్తమ సర్పంచ్ గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక సంచాలకుడు డాక్టర్ డి సుందరరామ్,అగ్రశ్రీ తిరుపతి మాట్లాడుతూ భారత గ్రామీణ అధ్యయనం,పరిశోధన అకాడమీ అగ్రశ్రీ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం భారత దేశంలో మొత్తం ఆరు జాతీయ స్థాయి అవార్డుల ప్రదానం ఉంటుందని, 2022-23 సంవత్సరానికి గాను పనితీరు,గ్రామ అభివృద్ధి ఆధారంగా అత్యున్నత జాతీయ స్దాయి పురస్కారం తెలంగాణ రాష్ట్రం నుండి 'ఈ గ్రామ స్వరాజ్ ' కింద మరియయపురం గ్రామం మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి ని ఉత్తమ సర్పంచ్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. వచ్చేనెల 17,18,19 తేదీల్లో తిరుపతిలో జరిగే జాతీయస్థాయి పంచాయతీరాజ్ సంస్థల సెమినార్ నందు వివిధ రాష్ట్రాల నుండి హాజరయ్యే ప్రతినిధుల సమక్షంలో అవార్డుల ప్రదానం జరుగుతుందని, అభివృద్ధి, పనితీరుపై జాతీయ స్థాయి అవార్డుకు మరియపురం గ్రామం ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి వారి సంస్ద సభ్యుల సహకారంతో ఉత్తమ గ్రామాల పనితీరుపై పరిశీలన చేసి అల్లం బాలిరెడ్డి ని గ్రామ స్వరాజ్ అవార్డుకు వారి యొక్క అవార్డుల జ్యూరీ కమిటీ ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.







## కొండ లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి వేడుకలు

### కట్కూరి ఆధ్వర్యంలో పరకాల బస్టాండ్

### ఆవరణలో మహా అన్నదానం

పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.పరకాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల బస్ స్టాండ్ ఆవరణలో మహా అన్నదానం ఏర్పాటు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పరకాల మండల పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దాసరి భిక్షపతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మశాలి యువజన సంఘం నాయకులు పోరండ్ల వేణు,ఆలేటి రాజు, దార్న వేణు గోపాల్ ,ఆలేటి శ్రీధర్, పోరండ్ల సాయి, బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు రవి,ఒంటేరు వరుణ్, ఎండి అలీ, ఒంటేరు శ్రావణ్,బొచ్చు కుమార్,లడె శ్రీకాంత్, బొచ్చు పాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్): ఇందిరా మహిళా శక్తి లబ్ధిదారులు ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మదర్ యూనిట్, పెరటి కోళ్ళ పెంపకము పై లబ్ధి దారులకు, సిబ్బందికి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ





ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం జిల్లాలో 9 మదర్ యూనిట్లను, ఒకొక్క యూనిట్ విలువ 2.91 లక్షలు, పెరటి కోళ్ల యూనిట్లు 1125, యూనిట్ విలువ 15 వేలు ఎంపిక చేసినట్లు తెలిపారు. లబ్ధి పొందిన మహిళా సంఘాలు వంద శాతం ప్రగతి సాధించాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో ములుగు జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలస్వామి, జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య, ఏపిఎం లు, సిసి లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే శాఖ పనితీరును మెరుగు పరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్);సర్వే శాఖ పనితీరుపై కలెక్టర్ ఆ శాఖ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో సంబంధిత సర్వే శాఖ అధికారులు, సిబ్బందితో సర్వే పనులను సమీక్షించారు. 486 సర్వే చేయవలసి ఉన్నందున పనులలో జాప్యం తగదని వేగవంతం చేయాలన్నారు. రోజువారీ లక్ష్యాలనురూపొందించుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు.కోర్ట్ కేసుల వరకు వెళ్లకుండా చేసుకోవాలన్నారు.సర్వే చేపట్టి నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసి నివేదిక ఇవ్వాలి. జనగామలో పెండింగ్ ఎక్కువగా ఉందన్నారు.అక్టోబర్ 21వ తేదీ లోగా సర్వేలన్ని పూర్తి చేయాలని, గూగుల్ షీట్ రూపొందించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలన్నారు.టీ ఎం 33లో ప్రభుత్వ స్థలాలు, కాలువలు, వక్ఫ్ బోర్డ్ , ఆబాది లే గాక ఎఫ్.టి.ఎల్. పరిధిలోని చెరువులు, కుంటలు సర్వేచేసి నివేదిక ఇవ్వాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సర్వే ల్యాండ్ రికారడ్స్ సహాయ సంచాలకులు మన్యం కొండ , ఉప సర్వే



అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమమే ఉద్యోగంగా జీవించినం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి
- గ్రామ, మండల ఉద్యమకారులకు జిల్లా కేంద్రాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- ఈనెల 27న కరీంనగర్ పట్టణంలో ఉద్యమకారుల ఆత్మీయ సన్మానం ఏర్పాటు
- హాజరుకానున్న జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్




కమలాపూర్ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో. అలాంటి వారి త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ తొలి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను విస్మరించారని ఉద్యమ కారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమార్ స్వామి అన్నారు. శనివారం కమలాపూర్ మండలంలోని ఉద్యమకారులతో కలిసి ఎమ్మార్వో మారుపాక సురేష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఉద్యమాకారుల కోసం నిర్విరామంగా ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయి అని విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను అణిచివేసిందని, టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అహంకారాన్ని ప్రదర్శించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల కుటుంబాల పరిస్థితులు నేడు ఆర్థికంగా చితికిలో పడ్డాయన్నారు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసిన పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. గ్రామాల్లో మండలాల్లో స్వరాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులు ఇండ్ల స్థలాలు జిల్లా కేంద్రాలలో ఇవ్వాలని కోరుతున్నారని ప్రభుత్వం వారి డిమాండ్లను పరిశీలించాలని కోరారు. ఉద్యమ సమయంలో పోలీసు కేసులు నమోదైన వారికే కాకుండా కేసులు నమోదు కాని వారిని కూడా గుర్తించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరడం జరిగిందన్నారు. ఈనెల 27 కరీంనగర్ పట్టణంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాకు ఉద్యమంలో ఒక గుండె కాయగా ఉన్న ప్రాంతం కమలాపూర్ అని మండలంలోని ఉప్పల్ రైలు రోకోతో ఉద్యమం మరో మెట్టు ఎక్కిందని అలాంటి ప్రాంత ఉద్యమకారులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో వేరైనా ఉద్యమకారుల ఎజెండా ఒక్కటే కనుక ఈనెల 27న జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి జెండాలను వదిలిపెట్టి ఉద్యమకారుడిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మౌటం సంపత్, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, జేరిపోతుల రమేష్, మాట్ల రవీందర్,నరిగె ఓదేలు, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ బాబు, కత్తి రమేష్,పాక కుమారస్వామి, నకీర్త ఓదేలు,ఇంజపురి రాజేందర్,కుక్కల రవి, పోచాల విజేందర్,కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ



వరంగల్ లీగల్ సెప్టెంబర్ 21 :మేజర్ న్యూస్ (సూర్య) జాతీయ లోక్ అదాలత్ ను ఈనెల 28న (శనివారం) నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మల గీతాంబా, హనుమకొండ జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణ దేవి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో, నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, కక్షిదారులు వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ–ఛాలన్ కేసులు, ప్రీ–లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని, కక్షిదారులు హాజరై తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని, రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని, రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1477 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామని వీటిలో క్రిమినల్ – 1366, ఎన్.ఐ.యాక్ట్ – 19, ఎం.ఎ.సి.టి.- 55, ల్యాండ్ అక్విజిషన్ –04, మనీ రికవరీ–09, సివిల్ –44, ప్రీ–లిటిగేషన్ ఎలక్ట్రిసిటి కేసులు– 2200, బ్యాంక్ కేసులు – 1451, బి.ఎస్.యన్.ఎల్. కేసులు–212 ఉన్నాయని తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం 1044 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని, వీటిలో క్రిమినల్ – 737, ఎన్.ఐ.యాక్ట్ – 74, ఎం.ఎ.సి.టి.- 47, బ్యాంక్ రికవరీ–18, వివాహ సంబంధిత–76, సివిల్ –92, ప్రీ–లిటిగేషన్ బ్యాంక్ కేసులు – 747, బి.ఎస్.యన్.ఎల్. కేసులు–269 ఉన్నాయని అన్నారు.రాజీపడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ–లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీ–లోక్ అదాలత్ లో ప్రీ– లిటిగేషన్ కేసుల, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రి–లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి

**-జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**

**-ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు**

**-రఘు ను అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్21,మేజర్ న్యూస్(సూర్య): సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ.. మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేని వారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్టాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది. ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు.

మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేధి తవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ మహిళ పై అత్యాచార హత్యకు నిరసనగా

# జాతీయ రహదారిపై రాస్తారోకో

# నిర్వహించిన ఆదివాసీ నాయకులు



ఏటూరునాగారం, సెప్టెంబర్21( మేజర్ న్యూస్ సూర్య ): ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళ మెస్త్రం నీలా బాయి పై జరిగిన అత్యాచార హత్యకు నిరసనగా శనివారం తుడుండెబ్బ నాయకులు ఐటీడీఏ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అత్యాచార హత్య నిందితులను ముస్లిం షేక్ ముకుందం ను పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ఉరి తీయాలని రాష్ట్ర గవర్నర్ చొరవ తీసుకుని అరెస్టు చేయాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కిలో మీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇట్టి కార్యక్రమంలో తుడుండెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులు పులిసే బాలకృష్ణ,వైస్ చైర్మన్ పొడెం బాబు,అలం కిషోర్, వట్టం జనార్ధన్, విద్యార్థి సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై తాజోద్దీన్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పేదలఇండ్లను కులిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుండ్ల కుంట కాలనీలో చీపిరి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో. ముఖ్యఅతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెక్క ఆడితే కడుపు నిండే పేద ప్రజలు ఇండ్లు కట్టుకొని కూలి పనులు చేసుకుని బతుకుతున్నారు. ఈ పేదలకు 58 జీవోల పట్టాలు వచ్చాయి. ఇంటి నెంబర్లు వచ్చాయి. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. కరెంటు బిల్లులు వచ్చాయి. రేషన్ కార్డులు ఉన్నాయి. ఆధార్ కార్డులు ఉన్నాయి. ఓటర్ కార్డులు ఉన్నాయి. మూడు పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు మారాయి ఇన్ని ఆధారాలు ఉన్న తర్వాత ఇండ్లను కులుస్తామని ఎందుకు నోటీసులు ఇస్తున్నారు ప్రజలను ఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఎకరాల కొద్ది ఆక్రమణకు గురైన భూములను వెలికి తీసి ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేదలకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకొని ఇండ్లను కూల్చొద్దని డిమాండ్ చేశారు. లేని వేడల పేదల పక్షాన సిపిఎం పార్టీ నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ, శాఖా కార్యదర్శి పూల సురేష్, సభ్యులు గుండ్ల బిక్షపతి, మచ్చ వెంకన్న, పూల ఉపేందర్, బేతమల వెంకటాద్రి, మీసాల రాణి, చేరాల రాజు, దుడ్డేల సుజాత, దొడ్డెల సురేష్, వంకాయల చంటి, బట్టు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

### రూ. 8 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): ప్రేమోన్మాది చేతిలో తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండగా నిలిచారు. మండలంలోని 16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లిదండ్రులు బాణోత్ శ్రీను, సుగుణలను కోల్పోయిన కూతురు దీపిక, కుమారుడు మదన్ లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అండగా నిలిచారు.ఆనాటి ప్రేమోన్మాది హత్యలో తల్లిదండ్రులను కోల్పోయిన కూతురు, కుమారుడిని పరామర్శించినపుడు ఇచ్చిన హామీ మేరకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 8 లక్షల చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు వారి రక్షణకు ప్రభుత్వం భాధ్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు. పిల్లలకు భవిష్యత్తులో పై చదువుల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం దీపిక, మదన్ లు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, గిర్దావర్ రషీద్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శి



మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ ఎంపీటీసీ, జిల్లా మహిళ కార్యదర్శి రమాబాయి మైబూసింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, నాయకులు లాల్ సింగ్, ధన్సింగ్ నాయక్, సుక్యా నాయక్, శంకర్, కిషన్, మాణిక్యాం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రాములు, వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయంగా శనివారం పంపిణీ చేశారు.మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన గుగులోతు చంద్రమ్మ మృతి పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ విచారం వ్యక్తం చేశారు.అనంతరం అతని కుటుంబ సభ్యులని పరామర్శించి అనంతరం ఆమె కుటుంబ సభ్యులైన గోవింద్, బాను ప్రసాద్ లకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బాదావతు వీరు నాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, బాదావతు బాలు, ఒంటరి బాబు, షేక్ ఖయాజ్, తేజావత్ శివ, సురేష్, దేవేందర్, గోడిషాల రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చిరు ధాన్యాల సంవత్సరం-

## పోషణ పక్షం...



చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు రాంసింగ్ తండా, హరియ నాయక్ తండా అంగన్ వాడి కేంద్రాలలో చిరు ధాన్యాల సంవత్సరం-పోషక పక్షం కార్యక్రమాన్ని అంగన్ వాడి ఉపాధ్యాయురాలు సరిత, స్వరూపల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, పిల్లలకు, తల్లులకు చిరు ధాన్యాలు, పోషక విలువలు వాటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేరాలు, ఏఎన్ఎం రాణి, అంగన్ వాడి ఆయాలు జ్యోతి, ఆగమ్మ, ఆశ వర్కర్లు రేణుక, భద్రమ్మ, చీనమ్మ, తల్లులు అనిత, మమత, అశ్విని, కల్పన, బాలికలు లలిత, అఖిల, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు....ఎమ్మెల్యే పేరు వాడడమేంటి?

### ప్రజా సంక్షేమ సారధికి చెడ్డ పేరు తీసుకువస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్ళ పల్లి రాజు

మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజా సంక్షేమ సారధి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెప్పుకొని అక్రమ ఇసుక రవాణా దందాకు పాల్పడితే సహించేది లేదని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కళ్లపల్లి రాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ..ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చెప్పాడని ఇసుక పర్మిట్ రాసుకొని అక్రమ దందా కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. స్థానిక గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారు , ప్రతిపక్ష నాయకులు కొందరు



వ్యక్తులతో ఇసుక మాఫియా ముఠా ఏర్పడి ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తేవాలనే లక్ష్యంతో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా ఎవరినైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.



### మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు



ఏటూరు నాగారం,సెప్టెంబర్21( మేజర్ న్యూస్ సూర్య ): ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో శనివారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్, సిఆర్పి ఆఫ్ పోలీసులు సరిహద్దు ప్రాంతాలు ప్రధాన కూడలిలు అడవి గ్రామాలలోవిస్తృతంగా తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ శబరిష్ ఏటుర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మావోయిస్టు వారోత్సవాలను పురస్కరించుకొని ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



దుగ్గొండి సెప్టెంబర్ 21 (మేటర్ న్యూస్) ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. దుగ్గొండి మండలం లోని మహ్మదాపురం పాక్స్ సొసైటీ ని సందర్శించి శనివారంతనిఖీ చేశారు తిమ్మంపేట గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించి, మిర్చి పంటలను నాటే ముందు దుక్కి లో ఎకరానికి 8కేజీ. ల చొప్పున ట్రైకోడర్మ ను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవి , వ్యవసాయ విస్తరణ అధికారులు హన్మంతు , రాజేష్ మరియు రైతులు రవికుమార్ , కొమురెల్లి పాల్గొన్నారు.

## టేకు కలప పట్టివేత

ఏటూరునాగారం, సెప్టెంబర్21( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం నాగారం మండల కేంద్రంలో కరకట్ట ప్రాంతంలో గల నాగులమ్మ గుడి సమీపంలో ట్రాక్టర్ లో తెచ్చి నిల్వ ఉంచిన టేకు కలప మూడు లక్షల రూపాయల విలువ చేసే 12 దుంగలను శనివారం ఉదయం ఫారెస్ట్ అధికారులు పట్టుకుని స్థానిక టింబర్ డిపో కు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ జరిపి కేసు నమోదు చేశామని ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రహేమాన్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదులో బిజెపి ముందుండాలి

### కేంద్రమంత్రి జార్జ్ కొరియన్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్); సభ్యత్వం నమోదులో తెలంగాణ రాష్ట్రం ముందుండాలని కేంద్ర మంత్రి జార్జి కురియన్ కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో గత కొద్ది కాలంగా నడుస్తున్న సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించి నాయకులతో చర్చించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు దశమంత రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని బిజెపి అనుబంధ సంఘాలతో కలుపుకొని సభ్యత్వం నమోదు లక్ష్యానికి మించి చేయాల్సిందిగా ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా రంజక పథకాలను తీసుకొస్తూ అందరితో కొనియాడ పడుతుందని ఆయన అన్నారు. బిజెపిలోని ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే సభ్యత్వ నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్దదైన భారత దేశాన్ని బిజెపి ప్రభుత్వం పరిపాలించడం హర్షి నీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు దశమంత రెడ్డి అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బిజెపి సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి, కొంత శ్రీనివాస్ ,కె వి ఎల్ ఎన్ రెడ్డి, శివరాజ్ యాదవ్ సౌడ రమేష్ దుబ్బ రాజశేఖర్ ,జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సైబర్ కమాండో

### శిక్షణకు ఎంపికైన ప్రశాంత్ కుమార్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ళు కూడా అదే స్థాయిలో ప్రజల సొమ్మును దోచేస్తున్నారు. ప్రస్తుతం సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకి రెట్టింపు అవుతుందడంతో సైబర్ నేరాలను నియంత్రించడం కోసం ప్రధానమంత్రి అదేశాల మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధ్వర్యంలో నూతనంగా సైబర్ కమాండోల విభాగం ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించారు. ఇందుకోసం ఈ విభాగంలో సైబర్ కమాండోలుగా విధులు నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా వున్న పోలీస్, పారా మిలటరీ పోలీస్ విభాగంతో పాటు ఇతర భద్రత దళాల అనుబంధ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగివున్న అధికారులను వివిధ రూపాల్లో పరీక్షలను నిర్వహించి తుది దశకు సైబర్ కమాండోలుగా ఎంపిక చేశారు.ఎంపికైన సైబర్ కమాండోలకు ఆరు నెలల కాలం తమిళనాడు తిరుచ్చిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో(ఐ.ఐ.టీ) వీరికి సైబర్ నేరాల నియంత్రణ, సైబర్ నేరస్థుల గుర్తించడం, దర్యాప్తు, న్యాయవిచారణ మొదలైన అంశాలపై శిక్షణ అందించనున్నారు. ప్రతిష్టాత్మకైన ఈశిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం తరుపున వరంగల్ పోలీస్ కమిషనరేట్లో డిప్యూటీ ఏ.ఓ గా విధులు నిర్వహిస్తున్న ఏ. ప్రశాంత్ కుమార్ ఎంపికైనట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ అభినందిస్తూ, శిక్షణ తరగతుల ఎంపికకు సంబంధించిన ఉత్తర్వులను అందజేసారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నైపుణ్యం కలిగి వున్న ఉద్యోగులు తమ విధుల్లో మరింత రాణించేందుకు అధికారులు ప్రోత్సహించడంతో పాటు ప్రోత్సహకాలు కూడా వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

### డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



పరకాల, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్: మూడు తరాల స్వాతంత్య పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నివాళి అని పరకాల పోపా అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాబూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు పరకాల పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969 లోనే తన మంత్రి పదవిని త్యాగం చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధించేవరకు అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. 90 ఏళ్ల వృద్ధాప్యం చేయకుండా బాపూజీ తెలంగాణ కోసం ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం, ఆ తర్వాత నైజాం వ్యతిరేక పోరాటంలోనూ ముఖ్య భూమిక పోషించిన బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా ముందు నిలిచి తన జీవితాన్ని ఉద్యమాలకే అంకితం చేసిన గొప్ప నాయకుడని డాక్టర్.రాజేశ్వరప్రసాద్ అన్నారు. ఈనెల 27న ఆయన జయంతిని కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, మెండు రవీందర్ , పరకాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాసని దయాకర్, పద్మశాలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్షుడు రాచర్ల అశోక్, పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి చిదురాల దేవేందర్ పోపా కార్యదర్శి దుంపేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## వానకాలం ధాన్యం కొనుగోళ్లకు

### కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

వరంగల్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్: వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. ఈ సంవత్సరంలో 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం 203 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగు చేశారని తెలిపారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డిఎం సురేఖా, డిఆర్డీఓ కౌసల్యా దేవి, డిసి ఓ నీరజ, డిఏఓ అనురాధ, జిల్లా తునికల కొలతల అధికారి రియాజ్, రైస్ మిల్లర్లు, గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు

### -పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్21,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రతేక్య బృందాలు, పి.సి.పి ఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పి.సి.పిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం మండల, డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ కబ్జాలను కట్టడి చేయాలన్నారు.పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు.ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్.ఎం.పి వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనే చర్యలు ప్రారంభించాలని, అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్సీఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంయుక్త జ్ఞాపకార్థం

## విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ



పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ : పరకాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. కరిత.రాణి . ల సంయుక్త జ్ఞాపకార్థం విద్యార్థి విద్యార్థులకు, క్రీడా దుస్తులను బహుకరించడం జరిగింది. బహుకరించిన వారికి పాఠశాల పక్షాన ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియ జేసినారు. పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ ముఖ్యమంత్రి సహాయనిధికి తన వంతుగా ఒక నెల వేతనంను విరాళంగా అందజేసినారు .ఇరువురికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరి సురేందర్ మండల నోడల్ అధికారి నామాల సాంబయ్య అశోక్ ఎండి దావత్ ఓ భాగ్యమ్మ సుచరిత కే అరుణ స్వప్న నాగమణి సంజీవయ్య బిక్షపతి ట్రైనింగ్ టీచర్స్ సప్న సోనీ పాల్గొన్నారు

## శ్రీ నారాయణ పాఠశాలలో బ్లూ కలర్స్ డే



గణపురం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో శనివారం ఘనంగా బ్లూ కలర్స్ డే నిర్వహించారు. పిల్లలు 'నీటిని కాపాడండి మన మాతృభూమిని రక్షించండి' అనే అంశంపై 'బ్లూ కలర్ డే' జరుపుకున్నారు. పిల్లలు మోడల్స్, చార్టు తయారు చేసి, సేవ్ ది ఎర్త్ అనే థీమ్ను ప్రచారం చేస్తూ స్కిట్లు, డ్యాన్స్,లు పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వ నమోదు

### హాజరైన కేంద్ర సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియాన్

పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లాకి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్ ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మరియు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థులకు

## మండల స్థాయి క్రీడలు

### మండల విద్యాశాఖ అధికారి రమాదేవి

పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని పరకాల విద్యాశాఖ అధికారి రమాదేవి పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ మరియు 26వ తేదీ రెండు రోజులు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని 25వ తేదీ 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలకు కబడ్డీ .కోకో.వాలీబాల్.ఆటలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు 26వ తేదీ 17 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలకు కబడ్డీ.కోకో .వాలీబాల్.క్రీడలు నిర్వహించి విజేతలను నిర్ణయించడం జరుగుతుందని తెలియజేశారు. అట్టి విజేతలు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనవచ్చునని అన్నారు.క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు సంబంధిత పిడి పిఈటి ల వద్ద క్రీడాకారుల జాబితాలు సిద్ధం చేసి స్టడీ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు జిరాక్సులతో పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారి రమాదేవి తెలిపారు.

### స్వరాష్ట్ర సాధన కోసం ఆస్తులు త్యాగం చేసిన

## కొండా లక్ష్మణ్ బాపూజీ

### కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్:స్వరాష్ట్ర సాధన ఉద్యమం కోసం స్వంత ఆస్తులు త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిర స్మరణీయం అని పరకాలమండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పరకాల లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు తెలంగాణ కోసం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని దారాదత్తం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు.తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.

## అధ్యాపకుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

గణపురం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని మోడల్ కళాశాల, పాఠశాలల్లో అధ్యాపకుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీటీ తెలుగు ,ఇంగ్లీష్ పిజిటి ఎకనామిక్ పిజిటి సివిక్స్, ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పైన పేర్కొన్న సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పీజీ, బీఈడీ, టెట్, అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 24న దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతి తెలిపారు.

## పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

### హాజరైన ఆర్డిఓ నారాయణ ఏసిపి కిషోర్ కుమార్

### నడికుడ తహసిల్దార్ నాగరాజు

పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి నారాయణ పరకాల ఏసిపి కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సెల్ఫోన్ విజ్ఞానానికే వాడాలని అవిజ్ఞానానికి ఉపయోగించరాదు అని తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలనునిర్ణయించుకుని ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని తెలిపారు మత్తు పానీయాలకు






మాదక ద్రవ్యాలకు గంజాయి లాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలియజేశారు. మన ఉన్నతికి ముందుండి సహాయం చేసిన వారిని ఏనాడు మరువద్దని మానవతా దృక్పథం ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశలో డిగ్రీ చదువు ప్రధాన భూమిక పోషిస్తుందని దానికోసమే ఓరియంటేషన్ కార్యక్రమం పెట్టడం అవగాహన కల్పించడం జరుగుతున్నదని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. ఓరియంటేషన్ వేడుకలలో విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించిన పరకాల శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్. అకాడమిక్ కోఆర్డినేటర్ మల్లయ్య. రామకృష్ణ విజయపాల్ రెడ్డి .అశోక్ కుమార్.శ్రీనివాస్ రెడ్డి .అశోక్.మహేందర్ రావు.జగదీష్ బాబు పావని కల్పన.సమ్మయ్య. ఈశ్వరమ్మ.భీమ్ రావు.శ్రీనివాస్ రెడ్డి.సంజయ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల ప్రజలకు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ డిఎంహెచ్వో అప్పయ్య



తాడ్వాయి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ములుగు డిఎంహెచ్వో అప్పయ్య అన్నారు. శనివారం మండలంలలోని తాడ్వాయి, బీరెల్లి ఆస్పత్రులను పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అటెండెన్స్ రిజిస్టర్ లను రికార్డులను మందులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక డాక్టర్ రంజిత్ డాక్టర్ స్నిగ్ధ, స్టాఫ్ నర్స్ ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయం అందించడం అభినందనీయం



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ 50వేల విరాళం అందజేసిన ఏకశిలా ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్21,మేజర్ న్యూస్(సూర్య): వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విద్యార్థులు సహాయం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధికి ఏకశిలా ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులువరద బాధితుల సహాయార్థం ఏకశిలా చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తమ వంతు సాయంగా సీఎం సహాయనిధికి 50000 చెక్కుని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో ఇటువంటి విపత్తులు ఎదురైనప్పుడు వారి వంతు ఆర్థిక సాయం చేయాలన్నారు.ఈ విధమైన సాయం చేసిన విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ అభినందించారు.



అదేవిధంగా సాయం చేసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే రమేష్ రెడ్డి,ఇన్చార్జిలు మయూరి,ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పాండవుల సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్

దుగ్గొండి సెప్టెంబర్ 21( మేజర్ న్యూ స్ )వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు పాండవుల వెంకటేశ్వర్లు తండ్రి పాండవుల సాయిలు చనిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్యనివారం సాయిలు మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోనెల నరహరి, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్, పాండవుల రాంబాబు, డ్యాగల శ్యామ్ ప్రసాద్, ఈర్ల రాజు, పిట్టల రామస్వామి, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, ఈర్ల నరేష్, పాండవుల రాజేశ్వర్, లక్క మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై రైతులు పంటలను ఆరబోయరాదు

### ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు



దుగ్గొండి సెప్టెంబర్ 21 ( మేజర్ న్యూస్) రైతులు పండించిన పంటను మొక్కజొన్నలు, పెసర్లు, కందులు, వరి ధాన్యము, అన్ని రకములైన పంటలను ప్రజలు వాహనాలు ప్రయాణించే రోడ్లపై పోసి వాహనదారులకు మనుషులకు ప్రాణాలు పోయే విధంగా చేస్తున్నారని రైతులెవరు రోడ్లపై పంటలను ఆరబోయరాదని దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్లమీద దాన్యం ఆరబోయడం వలన వాహనదారులు అదుపుతప్పి ప్రాణాలు పోయిన రోజులు చాలా ఉన్నాయి అన్నారు. ఒక ప్రాణం పోతే వారి కుటుంబం రోడ్డున పడుతుంది అన్నారు.మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ రోడ్లు సిసి రోడ్లమీద కానీ డాంబర్ రోడ్లమీద గాని ధాన్యం పోసినట్టయితే ధాన్యం పోసిన రైతుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన చట్టాలకు చాలా జరిమానాలు లేదా వాటికి తగ్గ శిక్షలు ఉన్నాయని,రైతులు అందరూ గమనించాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: మృతుల కుటుంబాల అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.శనివారం మండలంలోని బంధాల గ్రామపంచాయితీ పరిధిలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి పాపయ్య ( 55) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్,సింగల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్,గుమ్మడి



మల్లేష్ , తోలేం రామారావు,తోలేం ముత్తయ్య,పాయం నర్సింగరావు,చేల నాగేశ్వర్ రావు, ఆగబోయిన రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాల్ పల్లి రూరల్, సెప్టెంబర్ 21, మేజర్ సూర్య న్యూస్:పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, హెల్త్ సబ్ సెంటర్ల వైద్యులు, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ అధికారులతో పోషణ మాస కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, బాలింతలు గర్భిణీ స్త్రీలలో పౌష్టికార లోపం తలెత్తకుండా ఉండేందుకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో అమలు చేయాలని సరైన పౌష్టికాహారం అందించినప్పుడు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు.గ్రామాలలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రతి ఇల్లును పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సరైన బరువు లేకపోవడం, రక్తహీనత, ఇతర వైద్య పరమైన సమస్య ఎదుర్కొంటున్న పిల్లలను ,గర్భిణీ స్త్రీలను బాలింతలను, ఆయా మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స అందించాలని అన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను, గర్భిణీలను, బాలింతల సంబంధించిన నివేదికను అందించాలని తెలిపారు.పాఠశాలలో మధ్యాన్న భోజనం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పాఠశాలలో రక్తహీనత, వైద్య



పరమైన సమస్యలున్న విద్యార్థులను గుర్తించి వైద్యులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఎన్సిపి ఆర్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి మెరుగైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బాధ్యత యుతంగా వ్యవహరించి వాస్తవ నివేదికలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిడిపివోలు, సబ్ సెంటర్ల వైద్యులు, అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు,

# కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి

**- మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**

**- టెక్స్టైల్ పార్కుకు బాపూజీ పేరు పెట్టడం హర్షనీయం**

**- బాపూజీ కలలను సాకారం చేద్దాం**

**- కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం**

**- వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా బాబూజీ వర్ధంతి వేడుకలు**

**- పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలి కులస్తులు**

**- బాపూజీ విగ్రహానికి పూలమాలలు, నివాళులు**

హనుమకొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న



ప్రకటించాలని,ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం పద్మశాలి కుల బాంధవులకు ఉందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేడుకలను కులస్తులు ఘనంగా నిర్వహించారు. వరంగల్ కొత్తవాడ, హంటర్ రోడ్డులోని పద్మశాలి సంఘ భవనంలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి నేతలు



పూలమాలవేసి నివాళులర్పించి జై మార్కండేయ జై పద్మశాలి నినాదాలతో పోరెత్తించారు. ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ విశేష కృషి చేశారని ఆయన సేవలు బీసీ సమాజం మరిచిపోలేనిదని అన్నారు. బీసీల ఐక్యత కోసం, బీసీల రాజ్యాధికారం కోసం పోరాడిన వ్యక్తి, తెలంగాణ యోధుడు కొండా లక్ష్మణ్ బాబుజి అని గుర్తుకు చేశారు. వరంగల్ లోని టెక్స్టైల్ పార్కు కు లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం హర్షనీయమన్నారు. అఖిలభారత పద్మశాలి



సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆయన ఆలోచనలు, ఆశయాలను తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పద్మశాలీలు రాజకీయంగా మరింత పరిణితి చెందాలని, భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ ,అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్,అధ్యక్షులు చందా మల్లయ్య, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ,వెంగళ వేణుగోపాల్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, వేముల సదానందం, గైని సత్యనారాయణ, పోరండ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలి



గణపురం సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సహాయ్ ఎన్జీవో ఆధ్వర్యంలో శనివారం గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ కళాశాల,పాఠశాలలో బాల బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యా యులు కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి గణపురం మండల సోషల్ మోబలైజర్ ఇనుగాల అశోక్ బలుగూరి వెన్నెల సిలువేరు కవిత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు

గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రం నుండి ఉకల్ క్రాస్ కు వెల్లె దారిలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు,పెద్ద చెట్లు దారికి అడ్డంగా ఉండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఉండటంతో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి ,గీసుగొండ సీఐ బాబులాల్, దౌడు భరత్ సౌజన్యంతో జెసిబి సహాయంతో క్లియర్ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాహబూబ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్ , ఎండి జావిద్, మండల నాయకులు తాటికొండ నరేందర్ , చాడ సుదర్శన్ రెడ్డి, కోట ఆనందం, కందికొండ సాంబయ్య ,గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్ల సురేష్ ,సాంబ రెడ్డి,ఇనుముల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేట సొసైటీలో విచారణ జరిపించాలి

**జిల్లా సహకార శాఖ అధికారికి ఫిర్యాదు**




చెన్నారావుపేట సెప్టెంబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి కోరారు. శనివారం జిల్లా సహకార శాఖ అధికారికి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన శుక్రవారం సొసైటీ ఆవరణలో 67వ వార్షిక మహాసభను నిర్వహించారు. వార్షిక మహాసభలో సమర్పించిన సొసైటీ ఆడిట్ నివేదికలో జమ, చెల్లింపులు, వ్యాపార, ఆదాయ, వ్యయ, ఆస్తి బాధ్యతల పట్టికలను పరిశీలించగా అందులో భారీ అవకతవకలు ఉన్నాయని కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దానిని ఆమోదించకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, యాట శ్రీనివాస్, మంద శంకర్, మహమ్మద్ సుబాన్, బోడ విజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## బాపూజీకి భారత రత్న ఇవ్వాలి: వన్నాల

హన్మకొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. హన్మకొండ హంటర్ రోడ్ లోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ ప్రాంగణంలోని బాపూజీ నిలువెత్తు విగ్రహానికి ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చేర్మన్,వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వన్నాల మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహానీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాపూజీ స్ఫూర్తిదాయకంగా, నిస్వార్థ సేవలు అందించారని వన్నాల కొనియాడారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాట కాలంలో కీలక భూమిక పోషించారని వన్నాల స్మరించారు.రాష్ట్ర ప్రభుత్వం బాపూజీ జయంతిని మాత్రమే అధికారికంగా నిర్వహిస్తున్నది,వర్ధంతిని కూడా అధికారికంగా నిర్వహించాలని వన్నాల కోరారు. టైల్ పార్కుకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు నామకరణ చేయడం,గత ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు నామకరణ చేయడం ఆహ్వానించే పరిణామమని వన్నాల స్వాగతించారు.అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం,సహకార రంగాల పటిష్టత కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని వన్నాల అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లోనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధించే వరకు ఎలాంటి పదవులు తీసుకోనని శపథం చేసిన బాపూజీ చివరి వరకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి పోరాడిన గొప్ప వ్యక్తి అని వన్నాల ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత,హన్మకొండ జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆనందం,పద్మశాలి సేవా సంఘం నాయకులు పాశిగంటి రాజేందర్,గుండు సదానందం,శ్రమ శక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు.



# గంజాయి స్వాధీనం

గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)ధర్మారం లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి వద్ద గంజాయి లభ్యమైనట్లు గీసుగొండ సీఐ జి.బాబులాల్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 21వ తేదిన ఉదయం ఎస్.ఐ షేక్ జానీ పాషా తన సిబ్బందితో కలిసి ధర్మారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని పట్టుకొని బ్యాగును పరిశీలించగా అందులో గంజాయి లభ్యమైనట్లు తెలిపారు.గంజాయి తరలిస్తున్న వ్యక్తి వరంగల్ మండిబజార్ కు చెందిన మహమ్మద్ ఉబేద్ గా గుర్తించినట్లు ధృవీకరించారు.అతని వద్ద ఉన్న 250 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ జి.బాబులాల్ తెలిపారు

## పద్మశాలి మండల శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



పరకాల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: పరకాల మండల పద్మశాలి సేవ సంఘం మరియు పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణంలో గల బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ,పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పరకాల మండల పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దాసరి బిక్షపతి , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పొరండ్ల వేణు, రాజు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుబాసి వెంకటస్వామి, మడికొండ శ్రీనివాస్,పాడి ప్రతాప్ రెడ్డి,చిన్నాల గోనాథ్,శ్రీశైలం గౌడ్, ఎండి జాఫర్, రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ కడారి సమ్మయ్య, పాశికంటి రమేష్,దార్న వేణు బొమ్మకంటి చంద్రమౌళి,ఒంటేరు శ్రావణ్,దేవు శ్రీనివాస్,గుండా సత్య నారాయణ,లడె శ్రీకాంత్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను గుర్తు చేస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియా శీలకంగా పనిచేస్తునే వృత్తి పరంగా న్యాయవాది గా విధులు నిర్వహించేవారు స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ పాలనలో రెండు సార్లు ఎమ్మెల్యే గా మంత్రిగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉద్యమ క్షేత్రంగా ఆఫీసుకు హైదరాబాద్ జల దృశ్యంలో గల తన ఇంటిని టిఆర్ఎస్ ఆఫీసుకు వచ్చిన ఘనత బాపూజీ తన 96ఏట డిల్లీలో తీవ్రమైన చలిలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టిన ఉక్కు మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన మహా నాయకుడు అని కొనియాడారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### పాఠశాల అభివృద్ధికి భాగస్వామ్యం కావాలి
### జిల్లా సెక్టోరియల్ అధికారి- సుభాష్
### ఏచ్ఎం నర్సింహులు



ఖానాపూరం సెప్టెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో అశోక్ నగర్ ఎంపీపీస్ పాఠశాలలో శనివారం రోజు 3వ తల్లిదండ్రులు (పేరెంట్స్ ) సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్, ఏచ్ఎం నర్సిహులు హాజరై మాట్లాడుతు పాఠశాల అభివృద్ధి కి విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థులను పరిశుభ్రొ బట్టలువేసి , ఉదయం పాఠశాల కు వచ్చే ముందు టిఫన్ లేద అన్నౌ తినిపిచ్చి పాఠశాల కు పంపియాలని కోరారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యం ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టీవీ లకు, మొబైల్ ఫోన్ లకు విద్యార్థులను దూరంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల కు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు, పాఠశాల కు ఒక ఆయా ను,ఒక అటెండర్ ను నియమించాలని కోరారు. 5 తరగతి పిల్లలకు నవోదయ లాంటి కోచింగ్ ఇవ్వాలని, కోరారు. గతం కంటే కొంతవరకు పిల్లలు చదువు విషయం లో బాగానే చదువుతున్నారని అన్నారు. రెండు పాఠశాలలకు ఒక్కరే ఆయా ఉన్నారు. ఇద్దరు ఉంటే బాగుండని ఈ పాఠశాల సమావేశంలో 35 మంది విద్యార్థుల తల్లిదండ్రులు (పేరెంట్స్ )ఉపాధ్యాయులు బాలాజీ, రజిత, రజిత దేవి,సాంబయ్య, రాజు నాయక్,వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భీష్మ పితామహునికి ఘన నివాళి

### మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన మహానేత

శాయంపేట, సెప్టెంబర్ 21, ( సూర్య న్యూస్) : తెలంగాణ రాష్ట్ర భీష్మ పితామహులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ పోరాటంలో మంత్రి పదవి వివరించిన తృణప్రాయంగా వదిలివేసాడని శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్య పోరాటం నుంచి.. స్వరాష్ట్ర పోరాటం వరకుసాయుధ పోరాటం నుంచిసామాజిక న్యాయ పోరాటం వరకు,బహుముఖ పోరాట యోధుడు అణగారిన వర్గాల భీష్మ పితామహులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని,భావిభారత పౌరులకు మార్గదర్శకులు గా స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన త్యాగశీలి బాపూజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జీవితకాలం తెలంగాణ సాధన కోసం పరితపించిన మహానుభా వుడని గత పాలకులు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆయనను విస్మరించినా కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి,బాసని రవి, రాజు, కట్టయ్య, బాసాని మార్కండేయ, చంద్రమౌళి, వల్పదాసు రాము,తదితరులు పాల్గొన్నారు.



# సామాజికమాద్యమాలు సమాజహితమై ఉండాలి

**నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచిన కురవి యువకుడు రఘు**

**ఇన్ స్టాగ్రాం లో పోస్ట్.ధాతల సహకారంతో రూ.21లక్షలు ఆర్థిక సహాయం**

**నేటి యువత రఘును ఆదర్శంగా తీసుకోవాలి**

**రఘు ను అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**

కురవి సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాద్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్టాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందిందనే విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు.మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు.

అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు.మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు.తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలోరూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.